ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 27 అక్టోబరు, 2026 | పేజీలు : 08

రామాయణ కావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ: రామాయణం మహా కావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామాయణ కావ్య కర్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ ఎన్. రవి, తదితరులు పూలమాలవేశారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి మార్గంలో ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బుగులోని జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి

నవంబర్ 23 నుంచి 27 వరకు
వెంకటేశ్వర స్వామి బుగులోని జాతర
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ప్రజాపక్షం/భూపాలపల్లి : భూపాలపల్లి నియోజకవర్గం లోని రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఆర్అండ్బి, ఆర్డబ్ల్యుఎస్, వైద్య, రవాణా, పోలీస్, అగ్నిమాపక, అటవీశాఖల అధికారులతో జాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న జాతర మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. జాతర నిర్వహణకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. గతంలో మంజూరైన కోనేరు బావి, శాశ్వత కల్యాణ మండపం నిర్మాణం, విద్యుత్తు లైట్లు, పైప్లైన్, మెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 8.75 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జాతరకు వచ్చే రహదారులను మరమ్మతు చేసి భక్తుల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. జాతర ప్రాంతంలో చేపట్టాలని అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతుల కోసం అవసరమైన ప్రతిపాదనలను ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రూ.4 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అవసరమైన 2.5 ఎకరాల అటవీ భూమిని రెవెన్యూ భూమితో మార్పిడి చేసి కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని, అటవీ భూముల మళ్లింపునకు సంబంధించిన త్రీడీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా వారం రోజుల్లోగా చర్యలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు కొండపైకి వెళ్ళడానికి అనువుగా వెడురు తడికలతో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. మన జిల్లాతో పాటు ఇతర జిల్లాలు నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోర్లు, ఆర్డబ్ల్యూఎస్ పథకాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ వంటి పనులను ముందస్తుగానే చేపట్టాలని తెలిపారు. జాతర సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలన్నారు. జాతర ప్రాంతానికి చేరుకునే మార్గాల్లో రహదారుల మరమ్మతులు, భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, దేవాలయ ఈఓ శ్రీనివాస్, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, వైద్య, రవాణా, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు
సత్వరమే పరిష్కరించాలి



కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ప్రజాపక్షం/ములుగు: ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుపై తీసుకున్న చర్యలను సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 28 దరఖాస్తులు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 9, ఇందిరమ్మ ఇళ్లకు 2, పింఛన్లకు 3, ఇతర సమస్యలకు సంబంధించి 14 దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవికుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారుల డుమ్మా

సమాయానికి రాని అధికారులు

ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టింది.ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఇరవై ఎనిమిద శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా నాలుగు శాఖల అధికారులు మాత్రమే హాజరు కావడంతో ఖాళీ కుర్చిలు దర్శనిమించాయి. విద్యా శాఖ, పశువైద్య శాఖ, ఇరగేషన్, మాతా శిశు సంక్షేమ శాఖలు హాజరైయ్యాయి. ఉదయం 10:35 గంటలు దాటిన పలువురు అధికారులు హాజరు కాకపోవడం పలు విమర్శలకు దారితీసింది.మరోవైపు కార్యక్రామానికి వచ్చిన అధికారులు ప్రజా సమస్యలను ఆలకించాల్సింది పోయి సెల్ఫోన్లలో నిమగ్నమై కనిపించడంతో ప్రజలు ఆసహనం వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యలను మండల స్థాయిలోనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం పోందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుంది, అయితే అధికారులు సకాలంలో హాజరవకపోవడం వచ్చిన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ కార్యక్రమం లక్ష్యం నెరవేరడం లెదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజా సమస్యలు పట్టించుకునేదెవరు?: వివిధ ప్రజా సమస్యలతో ప్రజావాణికి వచ్చే ప్రజలు సంబందిత అధికారుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. తమ సమస్యలకు పరష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు అధికారులు అందుబాటులో లేక పోవడంతో ఎవరికీ తమ గోడు చెప్పుకోవాలొ తెలియని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించాల్సిన అధికారులూ సమయపాలన పాటించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి: ప్రజావాణి కార్యక్రామానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కార్యక్రమానికి గైర్హాజరైన అధికారుల తీరుపై విచారణ జరిపితగిన చర్యలు తిసుకోవాలని కోరుతున్నారు.



ప్రజావాణి అర్జీలపై దృష్టి సారించాలి

ప్రజాపక్షం / జనగామ: ప్రజావాణి అర్జీలపై దృష్టి సారించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మేయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్ ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. వివిధ సమస్యలపై 375 ధరఖాస్తులు రాగా వాటిని క్షుణంగా పరిశీలించి వాటి పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని బాలజీనగర్‌కు చెందిన బెలిదే శైలజ బ్యాంక్ రుణంలో జీరాక్స్ సెంటర్ పెట్టి పాస్‌పోర్టు ఫోటో తీసేందుకు యూనిట్‌కు ధరఖాస్తు చేయగా తిరస్కరించారని అనుమతి ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బచ్చన్నపేట మండలం కొడ్యటూరు గ్రామానికి చెందిన మల్లం శ్రీహరి తనకు పది గుంటల భూబమి వంశపారంపర్యంగా సంక్రమించిందని ఆ భూమి ఇతరుల పేరున రికార్డుల్లో వస్తోందని దానికి తొలగించి తన పేరకు మార్చాలని కోరారు. పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన చెరుకు చిన్న రాములు తనకు ఉన్న రెండు ఎకరాల భూమి పట్టా చేయాలని విజ్ఞప్తి చేశారు. బొత్తలపల్లె గ్రామానికి చెందిన ఎం భద్రమ్మ తన ఇల్లు కూలిపోయే పరిస్థితి ఉన్నందున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఇలా అనేక మంది తమ సమస్యల్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రజావాణిలో జడ్పి సిఈఓ బలరామరావు, డిఆర్‌డిఓ భాస్కర్, జనగామ మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, సిపిఓ చిన కోట్యానాయక్, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి స్థలాల లబ్ధిదారులకు సూచన

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ పట్టన పరిధిలోని శామీర్‌పేటలో మూడో విడుత ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారిలో 2023లో ఆచూకి లభించని 665 మంది జాబితాను జిల్లా అధికారిక వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. జాబితాలో పేర్కొన్న వారు తమ ఇంటి స్థలాల పట్టా, గుర్తింపు కార్డులతో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 10 రోజుల లోగా జనగామ ఆర్డీవో ఎదుట హాజరు కావాలని సూచించారు. జాబితాను సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డుల్లోను ఉంచినట్లు పేర్కొన్నారు.

కొడకండ్లలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/కొడకండ్ల: మండల కేంద్రం నుంచి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను వేరే ప్రాంతానికి తరలిస్తారనే ప్రచారంపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ ఉప సర్పంచ్ ఎండీ షన్న ఆధ్వర్యంలో ప్రజావాణిలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో అందుబాటులో ఉన్న భూముల వివరాలను ఏఈకి అందిచామని, తుది నిర్ణయం వారిదేనని తహశీల్దార్ అనిల్ బాబు తెలిపారు. మండల కేంద్రంలోనే పాఠశాల ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని పేరం రాము, స్థానిక నాయకులు, యువకులు, ప్రజలు పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలో పాఠశాల నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అక్రమాలు



ప్రజాపక్షం/హనుమకొండ: రాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీనేనని, దేశ ప్రజల కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారని ఏఐసీసీ పరిశీలకులు కేబీఆర్ నాయుడు అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా అక్రమ ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఓట్ బచావో – దేశ్ బచావో" ఉద్యమ మూడవ దశ ప్రచార కార్యాచరణ, మార్గదర్శకాలపై సోమవారం హనుమకొండ జిల్లా డీసీసీ భవన్‌లో అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో విస్తృత స్థాయి సమన్వయ సమావేశం, మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు, టీపీసీసీ కోఆర్డినేటర్ అరికెల నర్సా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కె.ఆర్.నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ గుండు సుధారాణి, మేర కోఆపరేటివ్ చైర్మన్ సంగ వెంకట్రాజం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, టిపిసిసి స్పోక్స్ పర్సన్ కూచన రవళి, మాజీ కార్పొరేటర్లు, మండల డివిజన్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ముఖ్య నాయకులు, ఉమ్మడి జిల్లాలోని వివిధ మండల, డివిజన్ ప్రెసిడెంట్లు, జిల్లా కమిటీ సభ్యులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాదా సీదాగా ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం



ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైనది. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో అధికారులు సర్పంచులు గైర్హాజరైనారు. సభ సాదాసీదాగా జరిగినది. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఏఈ బాపూరావు మాట్లాడుతూ మండలంలో ఐదు గ్రామపంచాయతీ కార్యాలయాలు, మూడు అంగన్వాడి కేంద్రాలు,10 వివో బిల్డింగులు ప్రభుత్వం నుండి నిర్మించుటకు ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు.. విద్యాశాఖ అధికారి నక్క విజయకుమార్ మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు నిధులు విడుదలైనట్లు నాగయ్య పల్లి స్కూల్లో కొరత ఉన్నటువంటి టీచర్లను పంపిస్తానని తెలిపారు... వ్యవసాయ అధికారి పొనుగోటి యాదగిరి మాట్లాడుతూ ఎండాకాలంలో వరి పంట వేయకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు . ప్రస్తుత పరిస్థితులలో వర్షాలు లేక చెరువుల యందు నీళ్లు లేక భూగర్భ జలాలు తగ్గిపోతున్న కారణంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. వివిధ శాఖల చెందిన అధికారులు వారి చేపట్టినటు వంటి అభివృద్ధి పనులు ఏ స్థాయిలో ఉన్నాయో వివరించారు. ముఖ్యంగా మంచి నీటి సమస్యలు రాకుండా గ్రామ సర్పంచులు కార్యదర్శులు ప్రణాళిక బద్ధంగా ఆలోచించి నీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మా శాఖలకు చెందిన అధికారులు గ్రామ సర్పంచులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోరమండల్ సంస్థ ఆర్వో ప్లాంట్ ప్రారంభం



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : ములుకనూరు సహకార సంఘం ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు కొప్పూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు.ఇందులో భాగంగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో గ్రోమోర్ గ్రామం కొప్పూర్ నందు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ ఆర్వో ప్లాంట్ ను ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కోరమండల్ జోనల్ మేనేజర్ ఎన్. హరి, సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్, కొప్పూర్ గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి గార్ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ములుకనూరు సహకార సంఘం డైరెక్టర్ మండ శ్రీనివాస్, కోరమండల్ ప్రతినిధులు శివశంకర్ రెడ్డి, హరిబాబు, కొప్పూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భీమదేవరపల్లిలో దళిత రైతు భూమి ఆక్రమణ



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలానికి చెందిన దళిత రైతుకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమిని కొందరు ఆక్రమించారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్ కు చెందిన ఎస్సీ (మాదిగ) కులానికి చెందిన రైతుకు 1995–96 లో ప్రభుత్వం సర్వే నెంబర్ 353 లో 12 గుంటల భూమికి పట్టా మంజూరు చేసింది. అయితే కొంతమంది తమ భూమిని ఆక్రమించి నష్టపరిచారని బాధితుడు ఆరోపిస్తున్నాడు.ఈ విషయంపై అనేకసార్లు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగినా పరిష్కారం లభించలేదని, తన భూమికి హద్దులు చూపించి, ఆక్రమణదారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని అర్జీలో కోరారు.ఆక్రమణకు పాల్పడినట్లుగా అర్జీలో పేర్కొన్న వారు వడ్లకొండ రమేష్, వడ్ల కొండ శ్రీకాంత్, సంతోష్, నైర మొండే యాదగిరి, గడ్డ కిషన్‌లు ఉన్నారు.ఈ మేరకు బాధిత రైతు మేలుబల్లి చౌకయ్య (తండ్రి కాశన్న నర్సయ్య) తహశీల్దార్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.

ప్రజావాణి 18 దరఖాస్తులు... పరిష్కారం అవుతున్నాయా?



ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం మందిరంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కమలాపూర్ మండలానికి చెందిన పలువురు హౌసింగ్ ఏఈ డిపార్ట్‌మెంట్ కి సంబంధించి 12 దరఖాస్తులు రాగా, ఎలక్ట్రిసిటి 1, ఎంపివో 2, ఎంపిడివో 1, తహశీల్దార్ 1, ఎస్‌హెచ్ఓ పోలీస్ స్టేషన్ కు 1 ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించగా సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరుగుతుంది. కానీ కమలాపూర్ మండల పరిషత్ లో ప్రారంభమైన పటి నుంచి ఇప్పటి వరకు చాలా తక్కువ సమస్యలు పరిష్కారం అయ్యాయని, అధికారులు సరైనటువంటి పర్యవేక్షణ చేయక ప్రజల సమస్యలు గానే ఉన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్, వరంగల్ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు మండలంలోని సోమారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 150 మందికి పైగా గ్రామస్థులకు ఉచితంగా రక్తపోటు (బీపీ), షుగర్, గుండె సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా, అవసరమైన వైద్య సేవలను పొందేందుకు వీలుగా ఉచిత ఓపీ కూపన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి, గ్రామ కార్యదర్శి హాజరయ్యారు.మెడికవర్ హాస్పిటల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఓంకార్‌తో పాటు ఆసుపత్రి వైద్య బృందం పాల్గొని గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సలహాలను అందించారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, తగిన వైద్య సలహాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మెడికవర్ హాస్పిటల్ కృషి చేస్తోందని తెలిపారు.భవిష్యత్తులోనూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేస్తూ, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు.

కాంగ్రెస్ ఎస్‌పి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

ప్రజాపక్షం/దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గనుపాక నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సిరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ వేముల మల్లేష్ మహారాజ్, మండల అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

వెట్టి చాకిరి నిర్మూలనపై అవగాహన

ప్రజాపక్షం/జనగామ టౌన్: వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులపై అవగాహన కల్పించేందుకు కార్మిక శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా స్వేచ్ఛా రథం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్మిక శాఖ అధికారి కుమారస్వామి తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జనగామ ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వెట్టి చాకిరీ బాధితులు టోల్ ఫ్రీ నంబర్ 080 69434343 ద్వారా సహాయం పొందొచ్చని తెలిపారు.

పంచాయ రికార్డుల్లో సర్పంచ్ సంతకాల ఫోర్జరీ



ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామ పంచాయతీకి సంబందించిన అధికారిక రికార్డుల్లో తన సంతకాలను ఫోర్జరీ చేసినట్లు ఆరోపిస్తూ గ్రామ సర్పంచ్ కాక సుమతీ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: సర్పంచ్



ప్రజాపక్షం/బచ్చన్నపేట: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, పండించిన పంటను ఐకేపీ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించాలని కొన్నె సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ సూచించారు. మండలంలోని కొన్నె గ్రామంలో సోమవారం ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పంటను కోసిన వెంటనే ఐకేపీ కేంద్రానికి తీసుకువచ్చి విక్రయిస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధర లభిస్తుందని తెలిపారు. రైతులు, ఐకేపీ కేంద్రం నిర్వాహకులు హమాలీలకు సహకరించి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్, సందీప్, ప్రదీప్, రేణుక, రమ్య, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మహేశ్వరి శివకుమార్, రామాంజనేయులు, రైతులు, హమాలీలు, ఐకేపీ కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన



ప్రజాపక్షం/బచ్చన్నపేట: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటల సాగులో తగిన జాగ్రత్తలు పాటించాలని బచ్చన్నపేట గ్రామ సర్పంచ అల్వాల నర్సింగరావు సూచించారు. సోమవారం బచ్చన్న పేట గ్రామ పంచాయితి కార్యాలంలో ప్రజలకు, రైతులకు నీటి సంరక్షణ, పంటల సాగు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో బచ్చన్నపేట గ్రామాన్ని ఆరోగ్యవంతంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, వెటర్నరీ డాక్టర్, వార్డు సభ్యులు ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం నుంచి తెలంగాణను రక్షించాలి



ప్రజాపక్షం/హనుమకొండ : ఎల్‌నినో ప్రభావం నుంచి తెలంగాణను రక్షించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ అన్నారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకరి ప్రశాంత్ ఆధ్వర్యంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ, జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ సంయుక్తంగా హనుమకొండలోని లోక్‌సత్తా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడి సమస్యలను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.నీళ్లు లేనప్పుడే నీటి విలువ తెలుస్తుందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, పరస్పర విమర్శలకు తావివ్వకుండా అఖిలపక్ష నాయకులు, మేధావుల సూచనలతో ప్రభుత్వం ముందుకు సాగాలని కోరారు.గోదావరి, ప్రాణహిత నదుల్లో నీరు ప్రవహిస్తున్నప్పటికీ, అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకొని తాగునీటి కొరతను తీర్చే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడం ద్వారా తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చాలని పలువురు మేధావులు సూచిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర ప్రధాన సలహాదారు పర్చా కోదండ రామారావు, ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహనరావు, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉండకుండా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 303 అర్జీలు అందాయి. ఇందులో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో 150 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 16, ఎంపీడీవో కార్యాలయాల్లో 137 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, మేన శ్రీను, అధికారులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత జిల్లాల్లో విద్యుత్ సిబ్బంది అప్రమత్తం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : తుఫాను ప్రభావంతో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు, ఈదురు గాలుల ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయాలు ఏర్పడకుండా క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పని చేయాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సంబంధిత సర్కిళ్ల ఎస్ఈలను ఆదేశించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్,వరంగల్, మహబూబాబాద్, పెద్దపల్లి జిల్లాలతో పాటు కరీంనగర్, హనుమకొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలపై తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తుగా సిబ్బందిని అప్రమత్తం చేసి, అత్యవసర మరమ్మతులకు అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం

తెగిపడిన విద్యుత్ తీగలు, నీట మునిగిన విద్యుత్ పరికరాల వద్ద ప్రజలు వెళ్లకుండా అవసరమైన హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి, సంబంధిత లైన్‌ను సురక్షితంగా వేరు చేసినట్లు నిర్ధారించుకున్న తర్వాతే మరమ్మతులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా స్పందిస్తూ, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యమిస్తూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సీఎండీ ఆదేశించారు.

ధరల భారంతో మధ్యతరగతిపై పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : బియ్యం, వంట నూనెలు, పప్పులు, ఉల్లిగడ్డలు, చక్కెరతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగి, సామాన్యులు, ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు.సోమవారం పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఇల్లు అద్దె, విద్య, వైద్యం, విద్యుత్, రవాణా వంటి ఖర్చులతో కుటుంబ బడ్జెట్ సతమతమవుతున్న తరుణంలో నిత్యావసర ధరలు 20 నుంచి 40 శాతం వరకు పెరగడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం పెరుగుతుండటంతో నెలవారీ బడ్జెట్‌ను సమతుల్యం చేసుకోవడం వేతన జీవులకు కష్టంగా మారిందన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయడం, వారానికి లేదా నెలకు ముందుగానే కుటుంబ బడ్జెట్ రూపొందించుకోవడం, వీలైనంత వరకు వృథా ఖర్చులను తగ్గించడం, వివిధ దుకాణాల్లో ధరలను పోల్చి సరసమైన చోట కొనుగోలు చేయడం, అవసరం లేని వస్తువులను నిల్వ చేసుకోకుండా ఉండటం మంచిదన్నారు. స్థానికంగా లభించే నాణ్యమైన ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం, ధరలు అనవసరంగా పెంచే వ్యాపారులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.అదే సమయంలో ప్రభుత్వం కూడా మార్కెట్‌పై నిరంతర నిఘా పెట్టి కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అడ్డుకట్ట వేయాలని నిమ్మల శ్రీనివాస్ కోరారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుని, మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ధరల నియంత్రణతో పాటు ప్రజల్లో పొదుపు, ప్రణాళికాబద్ధమైన ఖర్చు అలవాట్లు పెరగడం నేటి అవసరం" అని నిమ్మల శ్రీనివాస్ అన్నారు.

మాచర్ల భిక్షపతిని పరామర్శించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ప్రజాపక్షం/హసన్ పర్తి : హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన మాచర్ల బిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హనుమకొండలోని బండన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా బిక్షపతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వారి వెంట హసన్ పర్తి మండల అధ్యక్షులు అశోక్, నాగారం గ్రామ సర్పంచ్ సంతోష్,ఆత్మ కూరు మార్కెట్ వైస్ చైర్మెన్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్న మోదీ సర్కార్

ప్రజాపక్షం/జనగామ : కేంద్రంలోని మోదీ సర్కార్ రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని ఎఐసిసి పరిశీలకులు కెబిఆర్ నాయకుడు అన్నారు. సర్ పేరుతో ఓట్లు తొలగిస్తు చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేష్‌కుమార్ వెంటనే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కరువును రాజకీయం చేయొద్దని హరీష్‌రావుకు హితవు పలికారు. సోమవారం జనగామలోని విజయ పంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎఐసిసి పరిశీలకులు కెబిఆర్ నాయుడు, భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, టిపిసిసి కోఆర్డినేటర్ అరికెల నర్సారెడ్డిలు, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేషన్ కుమార్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని, లక్ష్మణ రేఖ దాటారన్నారు. మరో ఇద్దరు కమీషనర్లను లెక్క చేయకుండా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం సరియైంది కాదన్నారు. ఎల్ నినో పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు బచావో కార్యక్రమంలో నవంబర్ 1న ఉన్నందున కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో డిల్లీకి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సర్ ఇంచార్జీ శంకర్‌నాయక్, వైటిడిఎ సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, సర్ స్టేషన్‌ఘనపూర్ ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీను బాబు, జనగామ ఇంచార్జీ గజ్జి భాస్కర్, పాలకుర్తి ఇంచార్జీ ప్రమోద్ కుమార్, జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి, జగదీష్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రబెల్లిలో రైతులకు వ్యవసాయంపై అవగాహన

ప్రజాపక్షం/వేలేరు: రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంటల సంరక్షణకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని వేలేరు మండల వ్యవసాయ అధికారి కవిత సూచించారు.సోమవారం వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కాలేరు శ్రావణ్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కీటకాల నివారణ, పంటల సంరక్షణ, యాసంగి సాగులో పాటించాల్సిన పద్ధతులపై రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక, సాగు విధానాల్లో తగిన మార్పులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గ్రామ సర్పంచ్ కాలేరు శ్రవణ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి కవిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/జఫర్గడ్: స్టేషన్ ఘనపూర్ సోమవారం పట్టణ కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డితో కలిసి విద్యుత్ బకాయిలపై సమీక్షా సమావేశం నిర్వహించిన డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి.సారయ్య పరిస్థితులను బట్టి విద్యుత్ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఘనపూర్ పట్టణపరిధి విద్యుత్ సిబ్బందితో సమీక్షలో డిఈ మాట్లాడుతూ విద్యుత్ బకాయిల వసూళ్ల ప్రక్రియ వేఘవంతం చేయాలన్నారు. పేరుకుపోయిన బకాయిలను రాబట్టడానికి సిబ్బంది ప్రత్యేక ప్రణాళిక ద్వారా వసూళ్లలో ఈనెల నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు,భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ ఎండి.యాఖుబ్ పాషా, ఏఈ పి.శంకర్, శ్వేత, సబ్ ఇంజనీర్ సాధన, హరిత, ఫోర్మెన్ ఎస్.రవీందర్, ఎస్ఎల్ఐ ఎల్.రామాచారి,లైన్మెన్ వి.శ్రీధర్, ఏ.యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

హేమాచలుని సన్నిధిలో కాళేశ్వరం సిసిఎఫ్



ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా పిలువబడే ఆలయం ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మ వార్ల ఆలయానికి సోమవారం కాళేశ్వరం జోన్ అటవీ సిసిఎఫ్ శాఖ ప్రభాకర్ దర్శించుకున్నారు. ముందుగా అలయ సాంప్రదాయం ప్రకారం అలయ అర్చకులు స్వాగతం పలికారు. తరువాత గర్భాలయంలో వారి పేరున అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించారు. అనంతరం ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదలు కాళేశ్వరం సిసిఎఫ్ ప్రభాకర్ కు అర్చకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అటవీ శాఖ అధికారి ఎండి లాయక్ హుస్సేన్, డిప్యూటీ అటవీ అధికారులు బీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజాపక్షం/భూపాలపల్లి : మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. రామాయణ మహాకావ్యాన్ని రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి భారతీయ సంస్కృతి, సాహిత్య చరిత్రలో విశిష్ట స్థానం కలిగిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన రచనలు సత్యం, ధర్మం, న్యాయం, మానవతా విలువలను తరతరాలకు చాటిచెబుతున్నాయని అన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్, రత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/భూపాలపల్లి : ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 70 దరఖాస్తులు ప్రజల నుండి అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిలో దరఖాస్తులు అందచేస్తున్నారని తెలిపారు. అర్జీలను అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార స్వభావాన్ని ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన...

ప్రజాపక్షం/వాజేడు : మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఇండాలని పేరూరు ఎస్సై రేఖ ఆశోక్ సూచించారు.ములుగు జిల్లా వాజేడు మండంల లోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం పోలీస్ సిబ్బందితో కలిసి మాదకాద్రవ్యాల నివారణ, ఆన్లైన్ మోసాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని వివరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిచిన సమాచారం తెలిస్తే పోలిస్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలగే ప్రస్తుత కాలంలో ఆన్లైన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతుల్లో ప్రళలను మోసం చేస్తున్నారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్, సందేశాలు,అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివారాలు, రాహస్య సంకేతాలు, ఒక సారి వినియోగించే ధ్రువీకరణ సంఖ్యలను ఓటీపీ ఎవరికీ వెల్లడించకూడదని సూచించారు. ఆన్లైన్ ద్వారా డబ్బులు పోగొట్టుకున్నట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ నేరాల సహాయ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా బాధితులకి సహాయం అందే అవకాశం ఉంటుందని వివరించారుం ప్రజాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆన్లైన్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై రేఖ ఆశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో పేరూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొవిడ్ వారియర్స్‌ను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపక్షం/భూపాలపల్లి : కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులను నేడు తమ హక్కుల కోసం రోడ్డెక్కే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 14 వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె ఆమె హాజరై బీజేపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎన్‌హెచ్‌ఎం వైద్యులు, సిబ్బంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారని గుర్తుచేశారు. అలాంటి ఉద్యోగుల సేవలను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం, వారి న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ప్రజలకు ఆపత్కాలంలో అండగా నిలిచిన వారిని నేడు తమ భవిష్యత్తు కోసం పోరాటం చేసే స్థితికి తీసుకురావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరి విడనాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరుకల గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్, మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్, బీజేపీ నాయకుడు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ట్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాపక్షం/మంగపేట : తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ సూచన మేరకు సోమవారం మంగపేట మండల కేందంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆది నారాయణ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటరు నమోదు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆర్ టి ఏ మెంబర్ వసంత శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి యువజన కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వరంగల్ నల్గొండ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నవంబర్ 6 వరకు ఓటరు నమోదు గడువు ఉన్నందున అర్హులైన పట్టభద్రుల ందరూ గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. మంగపేట మండలం నుంచి కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు అందించి,మొదటి ప్రాధాన్యత ఓటు తో పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి విజయాన్ని కానుకగా అందించాలని నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న రాజకీయ బలాన్ని ఓట్ల రూపంలో విజయంగా మలుచుకునేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని వారు సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరెందర్ చిన్నపెళ్లి రాంబాబు, బూర్గుల సతీష్ పాల్గొన్నారు.

అల్పాహార పథకం ప్రారంభం

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పిఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకాన్ని స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం, చదువుపై ఏకాగ్రతను పెంపొందించడం,పాఠశాలకు హాజరును ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు దొనికెల రాజేందర్ మాట్లాడుతూ..విద్యార్థుల శారీరక,మానసిక అభివృద్ధితో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ సుంకరి లక్ష్మి ,ఉపాధ్యాయ బృందం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ల తొలగింపు



ప్రజాపక్షం/వాజేడు : ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ సర్వీస్ వైర్లపై ప్రజాపక్షంలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. కార్యాలయానికి విద్యుత్ సరఫరా చేసే. సర్వీస్ వైరు దెబ్బతిని, ప్రమాదకరంగా మారిన విషయాన్ని ప్రజాపక్షం వాలుగులోకి తీసుకురావడంతో సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి కారణమయ్యే వైర్లను తొలగించారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోనే విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉండటంపై ప్రజాల్లో ఆందోళన వ్యక్తమైంది. వైర్లు తెగిపోయి, అతుకులు వేసినట్లుగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విషయంపై ''విద్యుత్ వైర్లపై అధికారుల నిర్లక్ష్యం.. ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?'' అనే శీర్షికతో ప్రజాపక్షంలో వార్త ప్రచురితమైంది. వార్తపై స్పందించిన అధికారులు ప్రమాదకరంగా ఉన్న సర్వీస్ వైర్లను తొలగించడంతో ప్రమాద ముప్పు తగ్గింది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికల పాత్ర మరోసారి స్పష్టమైంది. అయితే, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా విద్యుత్ వైర్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ప్రజాలు కోరుతున్నారు.

పారా మెడికల్ డిప్లామా ప్రవేశాల గడువు పొడగింపు

ప్రజాపక్షం/జనగామ టౌన్ : ప్రభుత్వ వైద్య కళాశాల, జనగామలో 202627 విద్యా సంవత్సరానికి పారా మెడికల్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగమణి తెలిపారు. మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్, ఆప్తాలమిక్ అసిస్టెంట్ రెండేళ్ల డిప్లొమా కోర్సులలో 30 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, వారు అందుబాటులో లేనిపక్షంలో ఇతర ఇంటర్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటారని వివరించారు. అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ప్రభుత్వ వైద్య కళాశాల, జనగామ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం తెలంగాణ పారా మెడికల్ బోర్డు వెబ్‌సైట్ టీజీపీఎంబీ.తెలంగాణ.గౌ.ఇన్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఆరుతడి పంటల సాగుతో అధిక లాభాలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట : ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు, నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్నందున రబీ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగుచేసి అధిక లాభాలు పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) అజయ్ రైతులకు సూచించారు. మండలంలోని కొడవటూరు గ్రామంలో సర్పంచ్ నీల కవిత మురళి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు సలు సూచనలు చేశారు. శనగ, పెసర, మినుము, ఆవాలు, నువ్వులు, కుసుమ, జొన్న, వేరుశెనగ, తదితర రుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతోపాటు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచడంతోపాటు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి, జూనియర్ వెటర్నరీ అధికారి శ్రీధర్‌బాబు, పంచాయితి కార్యదర్శి వీరస్వామి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో పట్టభద్రుల ఓట్లు చేర్పింపు పూర్తి కావాలి

ప్రజాపక్షం/జనగామ : వారం రోజుల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల చేర్పింపు పూర్తి కావాని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జనగామలోని గాయత్రి గార్డెన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. చామల కిరన్‌కుమార్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మూడేళ్ల క్రితం డిగ్రీ పూర్తి చేసి పట్టా పొందిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. పూర్తి బాధ్యత మండల, పట్టణ అధ్యక్షులదే అని మరో ఇద్దరితో కలిసి కమిటీగా ఏర్పడి గ్రామగ్రామాణ ఎంత మంది ఉన్నారో గుర్తించి



ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. నవంబర్ 6వ వరకే అవకాశం ఉందని, కాంగ్రెస్ శ్రేణులు పూర్తి స్థాయిలో కదలి నవంబర్ రెండు, మూడు తేదీల లోపే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి బాధ్యత అనే విషయం మరిపోలేదన్నారు. ఎవరు ఎన్ని చేర్పించారనేది లెక్కలతో సహా నియోజకవర్గం, జిల్లా కేంద్రంలో నమోదు చేయాలని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఇప్పుడు ఉన్న లక్ష్యం ఎమ్మెల్సీ ఎన్నికలే అన్నారు. అందకే అందరు కష్ట పడి పనిచేయాలని, ఓట్ల చేర్పింప తరువాత ఓటింగ్ ఎలా అనేది చెప్తామన్నారు. మూడేళ్ల క్రితమే డిగ్రీ పూర్తి చేసినా సర్టిఫికేట్లు పొందని వారు ఎవరైనా ఉంటే ఆయా కళాశాలతో మాట్లాడతామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాల మణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆర్‌టిఐ సభ్యులు అభిగౌడ్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంటలకు నీళ్లు అడిగితే అక్రమ కేసులు పెట్టడం సరికాదు

ప్రజాపక్షం/తొర్రూరు : రైతులకు వెంటనే దేవాదుల, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా పంటలకు సాగునీరు అందించాలని బిజెపి నేతలు ధర్నా చేస్తే వారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని భారతీయ జనతా పార్టీ తొర్రూరు అర్బన్, రూరల్, పెద్దవంగర మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేశ్, గట్టు రాంబాబు, కటోజు భాస్కరాచారిలు అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములుగౌడ్, పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీలతో కలిసి వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సాగు నీరు లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని పరిస్థితిని రైతుల పక్షాన దేవరుప్పుల మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తూ ప్రభుత్వానికి తెలియజేసే క్రమంలో ఉద్యమం చేస్తున్న బిజెపి నాయకులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీళ్ల విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమాలు తప్పవన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గడ్డల శేఖర్, సీహెచ్.విజయ్‌కుమార్, మంగళపల్లి యాకన్న, ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, నూకల నవీన్, తూర్పాటి సాయిముఖేశ్, గుగులోతు భాస్కర్ నాయక్, తాడిశెట్టి నవీన్, నాయకులు పాల్గొన్నారు.

బాలాజీ పాఠశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గుంటి జ్యోత్స్న మాట్లాడుతూ ఫోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించి పిల్లలు తమకు తాము ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పిస్తూ, పిల్లలందరూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, ఎవరైనా తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించినప్పుడు మౌనంగా ఉండకుండా, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పెద్దలకు తెలియజేయాలని సూచించారు. అలాగే వారు మాట్లాడుతూ పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, అసౌకర్యాన్ని కలిగించే స్పర్శల గురించి వివరించడం జరిగింది. పిల్లలకు రక్షణ కోసం ఉపయోగపడే ముఖ్యమైన హెల్ప్‌లైన్ నెంబర్ 1098 గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు. అలాగే బాలాజీ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ ముజీజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత భద్రత, మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య తేడాను గుర్తించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ మేకల మహేందర్, లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ బానోత్ స్వామి దాసు, బాలాజీ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కుమ్మరికుంట పార్కును అభివృద్ధి చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పురపాలక సంఘం పరిధిలోని 22వ వార్డులో ఉన్న కుమ్మరి కుంట పార్కును అభివృద్ధి చేసి, సర్వాపురం, రాంనగర్ స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బిఆర్ఎస్ నేత మాదాసి ప్రవీణ్ కోరారు. నర్సంపేట పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా, పిల్లలు ఆటలాడుకోవడానికి, వృద్ధులు, ఇతర ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, వ్యాయామం చేసుకోవడానికి తగిన స్థాయిలో అభివృద్ధి చేసిన పార్కులు అందుబాటులో లేవని, నర్సంపేట పురపాలక సంఘం 22వ వార్డులో ఉన్న కుమ్మరి కుంట పార్కును సమగ్రంగా అభివృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ పార్కును ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం ద్వారా 22వ వార్డు ప్రజలతో పాటు నర్సంపేట పట్టణ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పార్కు అభివృద్ధి పనుల ద్వారా సర్వాపురం, రాంనగర్‌లో స్థానికంగా నివసించే నిరుద్యోగ యువతకు, అర్హులైన ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. పార్కు నిర్వహణ, పచ్చదనం పెంపకం, మొక్కల సంరక్షణ, పారిశుధ్యం, భద్రత తదితర పనుల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా వారికి జీవనోపాధి లభించే అవకాశం ఉంటుందన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజాపక్షం / నల్లబెల్లి: వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు, మహిళలు, కాలనీ పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొని వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచించిన రామాయణం సమాజానికి అందించిన సందేశాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దమనిషి పత్తి సమ్మయ్య, అధ్యక్షుడు పత్తి రవి, ఉపాధ్యక్షుడు ముష్కె భరత్, కార్యదర్శి కందుగుల సందీప్‌తో పాటు పత్తి కర్ణాకర్, కందుగుల సతీష్, పత్తి నాగరాజు, చప్పుళ్ల రాంచెందర్, దేశెట్టి రాజా నర్సయ్య, కందుల సదయ్య, పత్తి సారయ్య, ముష్కె మనీష్ , వాల్మీకి బోయ ఆడపడుచులు పత్తి పద్మ, ముష్కె పద్మ, కందుగుల సరోజన, కందుల రాజేశ్వరి, చప్పుళ్ల పుష్ప, పత్తి రామ, చెప్పుల స్వరూప, తేజస్విని, భవాని, వైష్ణవి, తేజు శ్రీ ,కాలనీ పెద్దలు గుండాల శ్రీశైలం, కొత్తపెల్లి కోటి లింగాచారి, వార్డు సభ్యులు రాజన్న, ప్రవీణ్, మార్కండేయ, బొద్దుల నరసయ్య, మధు, హరీష్, సాంబన్న తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

ప్రజాపక్షం/ నర్సంపేట : పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పట్టణానికి చెందిన గీతాంజలి పాఠశాల విద్యార్థుల విచ్చేసి ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీసుల విధులు, విధానాలు, నేరాలు, ఆయుధాలు తదితర వాటిపై క్షుణ్ణంగా వివరించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో నర్సంపేట ఎసిపి రవీందర్ రెడ్డి, నర్సంపేట ఎస్‌హెచ్ఒ శ్రీనివాస్, ఎస్సై రాజన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో కేవలం ఒకటే దరఖాస్తు

ప్రజాపక్షం/ తాడ్వాయి: సోమవారం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యలయంలొ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కేవలం ఒక్క దరఖాస్తు మాత్రమే అందినట్లుగా యంపిడిఓ రంగుబొట్ల తెజ తెలిపారు. మండల కేంద్రంలో ప్రజా సౌకర్యార్థం నిర్వహిస్తున్న ప్రజలంతా తమ సమస్యల పరిష్కారానికి వినియోగించుకొవాలని అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి సంఘం సభ్యత్వం కల్పించడంతో పాటు, 60 సంవత్సరాలు పైబడిన మహిళా, పురుష కార్మికులకు పూర్తి జీవిత కార్డు, నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని, సొంత ఇల్లు లేని కార్మికులకు భూమితో పాటు ఇల్లు మంజూరు చేయాలని భవన నిర్మాణ రంగం కార్మిక సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు వేములకొండ సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం కార్యాలయంలో సోమవారం సంఘం అధ్యక్షుడు కాటబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో శివశక్తి అవార్డు గ్రహీత మల్ల ఐలన్న కార్మికుల ఐక్యత కోసం అన్ని సంఘాలను సమైక్యపరుస్తూ బిఎన్ఆర్‌కే సంస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు వివిధ రకాల ప్రయోజనాలు అందేలా, వారి హక్కుల సాధన కోసం ఐలన్న ఆశయాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ కార్మికులు, వడ్రంగులు, ప్లంబర్లు, రాడ్ వైండింగ్, వెల్డింగ్ కార్మికులు, మట్టి పనివారు, ఇటుక, కంకర, సిమెంట్ పనివారు, ఎలక్ట్రీషియన్లు, పీఓపీ పనివారు, కలరింగ్, పెయింటింగ్, టైల్స్ కార్మికులు తదితర వృత్తులవారు సంఘంలో చేరాలని సూచించారు. సంఘంలో సభ్యత్వం కలిగిన కార్మికుల శుభకార్యాలకు రూ.30 వేల ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.2 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు సంఘం తరఫున ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నట్లు సంపత్ వివరించారు. ప్రతి మండల కమిటీ, గ్రామస్థాయి నాయకులు కార్మికులకు సభ్యత్వం కల్పించడంలో బాధ్యత తీసుకోవాలని, కార్మికులు క్రమశిక్షణతో సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పూర్తి జీవిత రక్షణ కార్డు, నెలకు రూ.5 వేల పింఛన్, సొంత ఇల్లు లేని వారికి భూమితో పాటు ఇల్లు, ప్రమాదాలు లేదా మరణం సంభవించినప్పుడు ప్రభుత్వపరంగా తగిన ఆర్థిక సహాయం అందించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల సభ్యులు చిలువేరు రాజేందర్, ఎండి. అజాముద్దీన్, జారీ శ్రీకాంత్, కొమ్ముక సుమన్, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కాటబోయిన సాంబయ్య, ఉపాధ్యక్షుడు బండారి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కొలిపాక మోహన్, కోశాధికారి పసునూరి వెంకటేశ్వర్లు, నెలకంటే కుమారస్వామి, నకిన బోయిన రాంబాబు, దేవండ్ల రోశయ్య, బత్తుల రవి, అల్లే రవికుమార్, బండి ఉపేందర్, దేవేందర్, తెప్ప రమేష్, ఎండి. అమ్మద్దిన్, అల్లాడి వెంకట్ నారాయణ, గడ్డం ప్రవీణ్, సుమన్, ఎస్‌కె మైండ్, తారాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ కాలనీలో ఇంటి నెంబర్లు కేటాయించాలి

ప్రజాపక్షం/వరంగల్ : వరంగల్ నగరంలోని(జిడబ్ల్యూఎంసి) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్, లక్ష్మీపురం సిపిఐ కాలనీలో నివసిస్తున్న సుమారు 200పేద కుటుంబాలకు ఇంటి నెంబర్లు కేటాయించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు, లక్ష్మీపురం సిపిఐ కాలనీ కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిడబ్ల్యూఎంసి అధికారులకు సోమవారం మెమోరాండం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం సిపిఐ కాలనీలో గత ఆరు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన పేదలు, కార్మికులు, రోజువారీ కూలీలు నివాసం ఉంటున్నారన్నారు. మొదట ప్రభుత్వ భూమి నందు గుడిసెలు వేసుకొని జీవనం ప్రారంభించిన కుటుంబాలు, క్రమంగా పక్కా ఇళ్లను నిర్మించుకొని తమ పిల్లలతో కలిసి జీవిస్తున్నారన్నారు. అయితే ఇప్పటివరకు ఇళ్లకు అధికారికంగా ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో పాటు, కరెంటు, మంచినీరు, డ్రైనేజీ, రహదారులు, చెత్త సేకరణ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంటి నెంబర్లు లేకపోవడం వల్ల ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రక్రియల్లోనూ ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందన్నారు. పేద కుటుంబాల నివాస సమస్యను మానవతా దృక్పథంతో అర్థతలను పరిశీలించి ఇంటి నెంబర్లు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని, కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సిపిఐ కాలనీ శాఖ సహాయ కార్యదర్శి తాటిపాముల ఉదయశ్రీ, శాఖ సభ్యులు ఈసం పల్లి మంజుల, ఎండి షమీనా, తోట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి రామాయణం.. మానవాళికి ధర్మ మార్గం!

ప్రజా పక్షం/ నెక్కొండ : మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన రచించిన రామాయణం అందించిన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. రామాయణం కేవలం ఒక ఇతిహాసం మాత్రమే కాదు.. మనిషి ఎలా జీవించాలి, కుటుంబ బంధాలను ఎలా కాపాడుకోవాలి, ఇచ్చిన మాటకు ఎలా కట్టుబడాలి, ధర్మం కోసం ఎలా నిలబడాలి అనే విషయాలను బోధించే జీవన మార్గదర్శి.శ్రీరాముడి ఏకపత్నీవ్రతం, సత్యవాక్కు, తండ్రి మాటకు గౌరవం, కష్టాల్లోనూ ధర్మాన్ని విడిచిపెట్టని నిబద్ధత నేటి సమాజానికి ఎంతో అవసరం. అధికారం, సంపద, స్వార్థం కోసం విలువలను పక్కనపెడుతున్న ఈ రోజుల్లో రామాయణంలోని ఆదర్శాలు మనిషికి బాధ్యతను, సంయమనాన్ని, నైతికతను గుర్తుచేస్తాయి. ఆచరణలో చూపడం. సత్యం, న్యాయం, కుటుంబ విలువలు, ఇతరుల పట్ల గౌరవం ప్రతి మనిషి జీవితంలో భాగమైనప్పుడే వాల్మీకి మహర్షి రచనకు నిజమైన గౌరవం లభిస్తుంది. ఆయన చూపిన మార్గాన్ని జీవితంలో ఆచరించే సంకల్పంగా మారాలి.

మహర్షి వాల్మీకి జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం

కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/మెదక్: మహర్షి వాల్మీకి జీవితం, ఆదర్శాలు, ఆయన రచించిన రామాయణం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం ధర్మం, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను బోధిస్తుందని తెలిపారు. అదనపు కలెక్టర్ నాగేష్‌తో పాటు డి ఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, బిసి సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, బిసి సంఘం నాయకులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం



ప్రజాపక్షం/పాపన్నపేట: మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. సోమవారం మండల పరిధిలోని పాఠశాలలో ఆయా గ్రామా సర్పంచులు అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభించగా, పాపన్నపేట ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, పాఠశాల చైర్మన్ భవాని, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఖలీమ్, ముశెట్టి కిష్టయ్య, సుంకరి శివయ్య, సంగమేశ్వర్, శ్రీనివాస్, చోటు, రమేష్, పాల్గొన్నారు.

నేటి నుంచి ఎల్ నినోపై ప్రత్యేక గ్రామ సభలు

ఎంపిడిఓ శ్రీనివాస్

ప్రజా పక్షం/రేగోడు: ఎల్ నినో వాటి ప్రభావంపై మంగళవారం నుంచి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం తెలిపారు. తాగునీరు పంటల సాగు నీటి సంరక్షణ ఇందిర ఇండ్లు చెరువుల మరమ్మతులు విద్యుత్ సమస్యలు తదితర వాటిపై సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలో తెలియజేయడం జరుగుతుందని అన్నారు గ్రామ సభలను ప్రతిరోజు రెండు గ్రామాలు నిర్వహిస్తామన్నారు మంగళవారం మక్త వెంకటాపురం, తిమ్మాపురం, 28 చౌదర్‌పల్లి కొత్వాల్ పల్లి, 29 రేగోడు, కొండాపూర్, 30న జగిర్యాల, ఆర్ ఇటిక్యాల, 31న పెద్ద తాండ, సంగమేశ్వర్ తాండ, నవంబర్ 3న దోసపల్లి గజ్జడ గజవాడ 4న సిందోల్ తాటిపల్లి 5న లింగంపల్లి 6 న ప్యారారం 7న మర్పల్లి పోచారం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాలతో రజకులకు అన్యాయం చేయొద్దు

రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘుస్వామి



ప్రజాపక్షం/మెదక్: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రజకులకు అన్యాయం చేయొద్దని జిల్లా అధ్యక్షుడు సంఘుస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం కులాల మధ్య విభేదాలు సృష్టించడం సరికాదని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బిసి–డి నుంచి బిసి–ఎలో చేర్చే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ జిల్లా అధ్యక్షుడు సంఘుస్వామి, పట్టణ అధ్యక్షుడు చౌదరి మల్లేశం, యూత్ ప్రెసిడెంట్ చౌదరి నవీన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు రజక సంఘం, నాయి బ్రాహ్మణ, వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘుస్వామి మాట్లాడుతూ బిసి ఎ కేటగిరీలో సుమారు 38 లక్షల జనాభా ఉన్న నేపథ్యంలో తమ హక్కులు, ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రజకుల హక్కులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, సంఘం సభ్యులందరూ ఐక్యంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బిసిఎ కులంలో ఉన్న అన్ని సంఘాల నాయకులు కలిసి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో రజక, నాయిబ్రాహ్మణ, వడ్డెర సంఘం నాయకులు సాయిలు, శంకర్ జనార్ధన్, బక్క వారి శివ, సంతోష్, గణేష్, మహేష్, శివ, వెంకటేష్, నారాయణ, అభిలాష్, సంపత్, రాజు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాపక్షం/నిజాంపేట: హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో దళిత యువకులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, యువకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబాలతో కలిసి జిల్లా ఎస్పి డివి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షలతో, సరైన విచారణ లేకుండా దళిత యువకులపై కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని వివిధ గ్రామాల్లో దళితులపై జరిగిన దాడులపై సమగ్ర విచారణ చేపట్టి, ఎస్సీ, ఎట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఎస్పి డివి శ్రీనివాసులు స్పందిస్తూ సమగ్ర విచారణ జరిపి, సంబంధం లేని వారిపై నమోదైన కేసుల విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య, జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, పంచమి చంద్రం, నీరుడి ఇసాక్, కె. మల్లేశం, బాధితులు మద్దెల జయంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు శాస్త్రీయ సాగు పద్ధతి పాటించాలి

మండల వ్యవసాయ అధికారి నెలవంక



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలో గల కాయితం పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి నెలవంక ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట మార్పిడి తప్పనిసరిగా పాటించాలని నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పంట అవశేషాల నిర్వహణ, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.నేల సారవంతంగా ఉండేలా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ పెట్టుబడి ఖర్చులను తగ్గిస్తూ, మెరుగైన దిగుబడులు అధిక లాభాలు పొందేందుకు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు నవీన్, విఠల్ రావు, ఆత్మ సిబ్బంది కిరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారీ అగ్ని ప్రమాదం

ప్రజాపక్షం/అల్లాదుర్గం : మండలంలోని గడిపెద్దాపూర్ శివారులో 161వ జాతీయ రహదారి పక్కన ఉన్న 'ది ఫామ్ సైడ్ ఫ్యామిలీ రెస్టారెంట్ (దాబా)లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దాబా పక్కన ఉన్న చెత్తను తగులబెట్టే క్రమంలో అతివేగంగా విచిన గాలితో నిప్పు రవ్వ ఎగిరి దాబాలోని గుడిసెలపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. తీవ్ర గాలులతో క్షణాల్లోనే మంటలు మొత్తం దాబాకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దాబాలోని సామాగ్రి పూర్తిగా కాలిపోయి సుమారు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు నిర్వాహకులు తెలిపారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. సమాచారం అందుకున్న జోగిపేట అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అప్పటికే దాబా పూర్తిగా కాలి బుడిదైంది.



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి



ప్రజాపక్షం/–రామాయంపేట: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.వెంకటాపూర్ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచు, వార్డు సభ్యులు, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా మహిళల కబడ్డీ జట్టు ఎంపిక



ప్రజాపక్షం/మెదక్: మెదక్ జిల్లా కేంద్రంలోని గుల్షన్ క్లబ్ ప్రాంగణంలో మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళల కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికల్లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ జట్టు ఈ నెల 28 నుంచి ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనసుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి ప్రసన్న కుమార్, ముఖ్య సలహాదారు కె. ప్రభు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యుడు శివకుమార్, మాజీ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు రమేష్ కుమార్, పి. రవి, డి. రవి, శ్రీకాంత్, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఎంపికైన క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవా కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/నిజాంపేట్: మండల కేంద్రంగా టిజిబి కస్టమర్ సర్వీస్ పాయింట్‌ను మేనేజర్ రాజు కుమార్ ప్రారంభించారు. కొత్త ఖాతాల ప్రారంభం, నగదు లావాదేవీలు, నగదు బదిలీ, డ్వాక్రా సంఘాల నగదు జమ చేయడం పాస్ బుక్ ప్రింట్ అప్డేట్, ఇకెవైసి తదితర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రుణాలు, బీమా సేవలను కూడా గ్రామస్థులు వినియోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలోఐరిక్స్ డిస్టిక్ హెడ్ శంకర్ ఛాసల్ మేనేజర్ వెంకటేష్ బ్యాంకు మిత్ర శ్రావణి నరసింహా చారి బ్యాంకు స్టాఫ్ స్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో రెండు దరఖాస్తులు



ప్రజాపక్షం/అల్లాదుర్గం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అల్లాదుర్గం పంచాయతీరాజ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు. ప్రజావాణిలో పాల్గొనని అధికారులపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల ప్రజలు కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ మల్లయ్య ఐకెపి, ఐసిడిఎస్, ఇరిగేషన్, విద్యుత్, వెటర్నరీ, ఆరోగ్య, ఫారెస్ట్ శాఖల అధికారులు ఉన్నారు.

నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు



ప్రజాపక్షం/రామాయంపేట: వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భగంలోకి ఇంకేటా చేసి భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు మండల పరిధిలోని దామరచెరువు గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను సోమవారం ప్రారంబించారు. గ్రామ సర్పంచ్ గీతాంజలి డానియెల్ అద్వర్యంలో పనులు చేపట్టారు. గ్రామంలో వర్షం నీటిని సంరక్షించడంతో పాటు భూగర్భ జలమట్టాన్ని పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలు, ఆలయాల వద్ద ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి గ్రామంలో ఇంకుడు గుంతలను నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచు తెలిపారు. ప్రజలు నీటి విలువను గుర్తించి వర్షపు నీటిని సంరక్షించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జ్యోస్నతో పాటు తదితరులు ఉన్నారు.

భక్తుల కోరికలు తీర్చే సమ్మక్క-సారక్క

ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని చిన్నగొట్టిముక్ల అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న సమ్మక్క సారలమ్మలకు శశికళ నర్సి ంలు దంపతులు అమ్మవార్లను దర్శించుకొని పసుపు, కుంకుమలతో పూలమాలలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకుంటున్నట్లు తెలిపారు. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఈ అమ్మవార్లు పూజలందుకుంటున్నారని వారు తెలిపారు.



పందుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజాపక్షం/బెజ్జంకి: మండల కేంద్రంలో విచ్చలవిడిగా సంచారిస్తున్న పందుల బెడదను అరికట్టి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని ఐలేని రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపిడివో ప్రవీణ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.వీటి వలన అపరిశుభ్రత పరిస్థితులు ఏర్పడటమే కాకుండా వ్యవసాయ పంట పొలాల్లో పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.వాటిని తరిమేందుకు యత్నిస్తే తిరగబడటంతో పిల్లలు,మహిళలు,వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకోని సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల పక్షాన కోరారు.

రైతులకు వరంగల్ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

ప్రజాపక్షం/కొండాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు అమలు చేయకపోవడం బాధకరమని భారతీయ కిషాన్ సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి అన్నారు. సోమవారం కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యపై కొండాపూర్ తహసీల్దార్ అశోక్ కు భారతీయ కిషాన్ సంఘ్ నేతలు వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను చెల్లిస్తామని చెప్పిన మాట ప్రకారం మూడు సంవత్సరాలకు గాను 36 వేల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దయానంద్ ,మొగులయ్య, బుచ్చయ్య, లక్ష్మణ్, గౌడ్, పాండురంగారెడ్డి, పాల్గొన్నారు.



ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం / మెదక్ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ,అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్వో అంబదాస్ రాజేశ్వర్ తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 69 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో భూ భారతి 26,ఇందిరమ్మ ఇండ్లు 07,పెన్షన్ 01,ఇతర 35 మొత్తం 69 అందాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్



ప్రజాపక్షం/రేగోడు : ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అరెస్టులకు భయపడేది లేదని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్ అన్నారు తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన చలో హైదరాబాద్ సీఎం ఇంటి ముట్టడి కి పిలుపునివ్వడంతో రేగోడు మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కేసులు లాఠీలకు భయపడలేదని అన్నారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చ మంటే అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ రేగోడు గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాయచోటి సుభాష్ రాములు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలం



ప్రజాపక్షం/ సిద్దిపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర సోమిరెడ్డి, రాగుల సారయ్య, కాముని శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, నల్ల నరేందర్ రెడ్డి, ములకల కనకరాజు, నాయకులు రవీందర్ రెడ్డి , ప్రభాకర్ వర్మలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల వద్ద ప్రభుత్వం ధాన్యం సేకరించకపోవడంతో రైతుల ధాన్యం దళారుల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను పూర్తిగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. గత రెండు మూడు రోజుల వరకు రూ.2400 క్వింటాలు చొప్పున ధాన్యాన్ని కొనుగోలు చేసిన వ్యాపారులు, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రూ.1800 కింటాలు చొప్పున ధాన్యాన్ని అన్ని కొనుగోలు చేయడం లేదన్నారు. వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రుణమాఫీ సరిగా చేయలేదన్నారు. కరెంటు సరఫరా సరిగా లేదు.. ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే దాని అమర్చి దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కీసర పాపయ్య బెదురు తిరుపతి, కాముని ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/ సిద్దిపేట : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు ప్రజావాణి పై అధికారులతో పలు అంశాలపైన సమీక్షిస్తూ ంచారు. నవంబర్ మొదటి, రెండు వారాల్లో వచ్చే వేసవిలో ఇంటింటికి తాగునీరు అందించేందుకు కార్యచరణ ప్రక్రియ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ా శాఖల వారిగా ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు, ఎప్పటిలోగా డిస్పోసల్ గూర్చి ఆరా తీస్తూ... ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్జిదారునికి రిప్లై ఇవ్వాలని, అలాగే కలెక్టరేట్ ప్రజావాణి కాకుండా నియోజకవర్గ వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 103 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్ డి సిలు సుదర్శన్ రెడ్డి, విజయలక్ష్మి , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు సెయింట్ మేరీస్ విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/గజ్వేల్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు జయంత్, హర్షవర్ధన్, సిమియోన్ ఫుట్ బాల్ క్రీడలో అత్యంత ప్రతిభ చాటారు. ఎస్జిఎఫ్ అండర్17 విభాగంలో ఫుట్బాల్ పోటీలు హైదరాబాద్‌లో జరగగా, రాష్ట్రస్థాయి పోటీల్లో జయంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో నవంబర్ 2 నుండి 6వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బల్లియాలో జరిగే జాతీయ స్థాయి బాధ్యులు ఇన్నారెడ్డి పేర్కొన్నారు. అయితే హర్షవర్ధన్, సిమియోన్ సెప్టెంబర్ 29న సిద్దిపేటలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి టోర్నమెంట్ సెలెక్షన్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా, వీరు ఈ నెల 29 నుండి 31వ తేదీ వరకు మేడ్చల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనను న్నట్లు ఆయన స్పష్టం చేశారు. క్రీడల్లో చక్కటి ప్రతిభను ప్రదర్శించి జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గౌరవంగా ఉందని, వీరిని స్ఫూర్తినీ తోటి విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ చక్కటి ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో థామస్ రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

ప్రజాపక్షం / నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన దేశెట్టి అభిజిత్ ను సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ మేర కు దేశెట్టి అభిజిత్ కు సూర్యాపేట మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించినందున అభిజిత్ తో పాటు ఆయన తల్లిదండ్రులను తండ్రి చిన్ననాటి మిత్రులు (క్లాస్మెంట్) ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన గ్రామానికి చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంలో అభిజిత్ ప్రయత్నం ఉందని అభినందించారు. మునుమందు మంచి ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అభిజిత్ తల్లిదండ్రులతో పాటు వారి క్లాస్మేట్ లు పాల్గొన్నారు.



అక్రమ ఇసుక నిలువలు సీజ్

ప్రజాపక్షం/పాపన్నపేట: అక్రమంగా నిలువచేసిన ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలోని నాగ్సన్ పల్లి లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించగా అక్రమంగా మూడు చోట్ల వేరు వేరు ప్రాంతాలలో అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు గుర్తించి, అక్రమ ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ మూడు ప్రాంతాలలో నిల్వ ఉంచిన ఇసుక 19 ట్రాక్టర్ల ఇసుక ఉంటుందని అంచనా వేశారు. అక్రమంగా మంజీరా నది నుండి ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నీటి సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణిలో లింగంపల్లి సర్పంచ్ దరఖాస్తు

ప్రజాపక్షం/రేగోడు : ప్రజావాణి దరఖాస్తులను సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు సోమవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఐదు దరఖాస్తులు వచ్చాయి. కొండాపూర్ శివారులోని పెద్ద చెరువు వద్ద సాగు చేస్తున్న భూమి రికార్డు చూపించడం లేదని మైలారం సంగప్ప ఫిర్యాదు చేశారు అదే గ్రామ శివారులోని 52 సర్వే నెంబరు రెండు గంటల భూమి మిస్ అయిందని అశ్విని ఫిర్యాదు చేశారు ఈ లింగంపల్లి గ్రామాలో తాగునీటి సమస్య ఉందని బోరు బావి మోటర్ ఏర్పాటు చేయాలని, బోరు వేయటకు నీటి వసరులను గుర్తించాలని రేగోడు పిఎసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు శ్రీ లింగంపల్లి సర్పంచ్ ఆనంద్ గ్రామస్తులతో కలిసి ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. సెల్ఫోన్ సిగ్నల్ అందడం లేదని సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కొండాపూర్ సర్పంచ్ పండరి చేశారు వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు

విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి సుచరిత

ప్రజాపక్షం/అల్లాదుర్గం : విద్యార్థులు చిన్ననాటి నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి సుచరిత తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవ అధికారిక సంస్థ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సుచరిత మాట్లాడుతూ మంచి, చెడు స్పర్శలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, సెల్ఫ్ డిఫెన్స్ విద్యను బాలికల జీవితంలో భాగస్వామ్యం చేయాలని , తల్లిదండ్రులు సున్నిత అంశాల గురించి పిల్లలకు వివరించాలని సూచించారు. బాల్య వివాహాలు చేయరాదని , చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. మైనర్లపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టేందుకు ఫోక్స్ చట్టం వచ్చిందని,18 ఏళ్ల లోపు బాల బాలికలకు చట్టం వర్తిస్తుందని చట్టంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా మైనర్లకు రక్షణ ఉంటుందని తెలియజేశారు. గురువులు పెద్దలను గౌరవించాలని, మంచి క్రమశిక్షణ తో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.



ప్రజావాణికి 4 దరఖాస్తులు...

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండల ఎంపిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో 4 దరఖాస్తులు వచ్చినట్టు ఎంపిడిఒ మార్టిన్ లూథర్ తెలిపారు. 4 దరఖాస్తులలో రెవెన్యూ విభాగానికి చెందినవి 2, ఎంపిఒకు చెందిన 1, హౌజింగ్ శాఖకు చెందిన ఒక దరఖాస్తు రాగా సంబంధిత అధికారులకు దరఖాస్తులను అందజేసినట్టు తెలిపారు. దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కమాన్‌ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/సంగారెడ్డి : గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణ వాడలో రెండు కమాన్ల నిర్మాణానికి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి, సోమవారం భూమి పూజ చేశారు. గురునానక్ మందిర్‌కు వెళ్లే ప్రవేశ మార్గంలో ఒకటి మందర్‌కు సమీపంలోని భవాన మందిర్ రోడ్డులో మరోక కమాన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు , డాక్టర్ సర్దార్ సురేందర్ గోపి సింగ్, సర్దార్ సతీపాల్, సింగ్ డాక్టర్ సర్దార్ భరత్, సింగ్, సిక్కు గురువు గురుదేవ్ సింగ్, పాల్గొన్నారు.

కెటిఆర్‌తో ఎమ్మెల్యే జీఎంఆర్ భేటీ

ప్రజాపక్షం/పటాన్‌చెరు: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్లా శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కు సోమవారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 30 వ తేదిన హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన సోదరుడు గూడెం మదుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సందీప్‌రెడ్డి, నిశ్చితార్థ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆహ్వానించారు. అనంతరం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ఉచితంగా 30 సైకిళ్ల పంపిణీ

ప్రజాపక్షం/కొండాపూర్ : కొండాపూర్ మండలం చెర్ల గోపులారం గ్రామం నుంచి మల్లేపల్లి ,తేర్పోల్ ప్రభుత్వ పాఠశాలలకు కాలినడకన వెళ్లే విద్యార్థుల కష్టాలను గుర్తించిన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత రెడ్డి, సొంత నిధులతో సోమవారం 30 విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుని బాగా సైకిళ్లు అందించినట్లు అనంత్‌రెడ్డి తెలిపారు. సైకిల్ లను పంపిణి చేసినందుకు గాను విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ అనంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరి సతీష్, ఉపసర్పంచ్ ,పుణ్యమ్మ ,రాములు నవీన్, రవి , సుజాత ,మాజీ సర్పంచ్ రత్నయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజాపక్షం/సంగారెడ్డి : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన పిర్యాదులను అత్యంత ప్రాధాన్యత నిస్తూ వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబందనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. పిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా బాదితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాద్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 పిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో సంగారెడ్డి డివిజన్ కు 9,జహీరాబాద్ డివిజన్‌కు 3, పిర్యాదులు అందగా కలెక్టరేటట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 35 పిర్యాదులు అందాయని అందోల్ డివిజన్ నుంచి ఏలాంటి పిర్యాదులు అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీసులను బెదిరించిన మహిళపై కేసు

ఏసిపి నర్సింలు

ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ ఏసీపీ కార్యాలయం వద్ద అధికారులను బెదిరించేందుకు ఆత్మహత్యాయత్నం చేసిన మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ నర్సింలు పేర్కొన్నారు. ఏసీపీ కార్యాలయ అధికారులు, సిబ్బందిని భయాందోళనలకు గురిచేసే ఉద్దేశంతో రాయపోల్ మండలం సయ్యద్ నగర్ కు చెందిన సయ్యద్ బేగం బీ (37) సోమవారం మధ్యాహ్నం ప్రజ్ఞాపూర్ లోని ఏసిపి కార్యాలయానికి వచ్చింది. అయితే కొంతసేపు కూర్చోవాలని సూచిస్తూ కార్యాలయ హోంగార్డు సయ్యద్ బేగం ను కోరారు. ఈ క్రమంలో ఆమె వెంట తెచ్చుకున్న ఎలుకల మందు నోట్లో వేసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. దీంతో అప్రమైన సిబ్బంది అడ్డుకొని ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఆమెపై గతంలోనూ పలు కేసులు ఉండగా, తన భర్తపై పెట్టిన కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులను బెదిరించేందుకు రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా, ఆమెపై గతంలో చట్టవిరుద్ధంగా మద్యం అమ్మినందుకు రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో ఎక్సైజ్ కేసు నమోదు కావడంతో పాటు, ఇరుగుపొరుగు వారితో గొడవలకు దిగినందున 4 న్యూసెన్స్ కేసులు కూడా నమోదై ఉన్నాయని ఏసీపీ నర్సింలు వివరించారు.

ధన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం

ఇన్చార్జ్ చైర్మేన్ శివన్న ,డైరెక్టర్లు విష్ణువర్దన్‌రెడ్డి, సీఈఓ దండురాజు



ప్రజాపక్షం/పటాన్‌చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని రుద్రారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు సెంటర్‌ను ఇన్చార్జ్ చైర్మేన్ శివన్న ,డైరెక్టర్లు విష్ణువర్దన్‌రెడ్డి, సీఈఓ దండురాజులు స్థానిక కౌన్సిలర్లు ప్రారంభించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం ,లక్డారం , వార్డులలో ఉన్న రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు ఏసిన వరి దాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన ప్రాథమిక వ్యవసాయ సహకారి సంఘం చైర్మన్ డైరెక్టర్లు విష్ణువర్దన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఏడిఏ మనోరమ్మ ఏఓ పటాన్ చెరు అగ్రి కల్చర్ ఏఓ శివకుమార్, ఏఈఓ మౌనిక రుద్రారం , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరపతి సహాకారం సంఘం సీఈఓ దండురాజులు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రుద్రారం వరి దాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంబించి కనీస మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడ్ రూపాయలు రూ. 2461, సాదారణ రకం రూ. 2441, సన్న ఓడ్లు కనీసం మద్దతు ధర క్వింటాలు, రూ. 2461 బోనస్ రూ. 500 సన్న ఓడ్లు మొత్తం ధర 2961 వ్యవసాయ శాఖ సంబందించిన అధికారులు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ఏలినియో వల్ల వరి పంట సాగు నీరు. వర్షాకాలం లేనందున వరి పంట వద్దు, జొన్న ,కుసుమ ఇతర పంటలు వేయాలని సంబందిత శాఖ అధికారులు తెలిపారు.

జిల్లా నుంచి నాలుగు జాతీయ ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన

అంతర్జాతీయ స్థాయి జపాన్‌కు రెండు ప్రదర్శనలు ఎంపిక

డి,ఇ,ఒ ఆర్ రోహిణిని అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజాపక్షం/సంగారెడ్డి : 12వ ఇన్స్పైర్ మనకు ఆవార్డ్స్ 2023–24 ,2024–2025నకు సంబందించిన జాతీయ స్థాయి పోటీలు తేది 12–10–2026 నుండి 14–10–2026 వరకు న్యూఢిల్లీలో ని భారత్ మండపం ప్రాంగణము, నందు తెలంగాణ రాష్ట్రము నుండి 52 ప్రాజెక్టులు వివిధ జిల్లాల నుండిఇ విద్యార్థులు పాల్గొన్నారు. టాప్ 60 కి తెలంగాణ రాష్ట్రం నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కాగ సంగారెడ్డి జిల్లా నుంచి నలుగురు జాతీయ స్థాయిలో పాల్గొనగా ఇద్దరు విద్యార్థులకు టాప్ 60కి అంతర్జాతీయ స్థాయికి ఎంపికావడం జరిగింది. మీరు త్వరలో జరిగే రాష్ట్రపతి భవన్‌లో వీరి ప్రదర్శనలు పాల్గొంటూ రాష్ట్రపతితో విందు కార్యక్రమంలో పాల్గొనే చక్కటి అవకాశం వీరికి లబించింది. వీరు హైస్కూల్ ఎక్స్పోజ్ ప్రోగ్రాం అంతర్జాతీయ స్థాయిలో జరిగే జపాన్ కి కూడ వీరిని ఎంపిక చేయడం జరుగుతుంది. ఇందులో సంగారెడ్డి జిల్లా నుండి 1. చౌడపురం సాయి మేఘన, ఆరిజిన్ టెక్నో స్కూల్ పటాన్‌చెరు ,మిరియాల స్పే కంటి చూపును తాత్కాలికంగా అడ్డుకునే ఎల్ఈ డి లైట్లతో కూడిన నిరోదక కవచం సంబందించిన ప్రయోగం (అంతర్జాతీయ స్థాయికి ఎంపిక) 2 పూర్ణిత రెడ్డి, భారతీయ విద్యాభవన్ బిహెచ్ ఎల్ కృతిమ మేదస్సు సహాయంతో దృష్టి లోపం ఉన్న వారికి సహాయం చేయడం (అంతర్జాతీయస్థాయికి ఎంపిక) 3 రుద్ర శరణ్య పాయినీర్ స్కూల్ సంగారెడ్డి గృహ అవసరాల కోసం బహుళ ప్రయోజనాల వస్తు రవాణా సాదనం . 4. ఆయుష్ కుమార్ ఉపాద్యాయ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషన్ స్కూల్ వడక్ పల్లి అమీన్‌పూర్ టాక్ గురు సమాచారం మార్పిడి లోని అడ్డంకులకు అధిగమించంద దృష్టిలోపం ఉన్న వారికి సహాయం చేసే పరికరం చేయడం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడ భవిష్యత్తులో నుంచి శాస్త్రవేత్తలుగా మన సంగారెడ్డి జిల్లాకు మంచి పేరును తీసుకురవాలన్నారు. అదేవిధంగా సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయపరమైన నూతన ఆవిష్కరణలు చేసే దేశానికి ఉపయోగపడే మంచి శాస్త్రవేత్తలుగా స్థిరపమాలని అన్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన సాయి మేఘన ,పూర్ణిత రెడ్డి ,ఆయుష్, రుద్ర శరణ్య, విద్యార్థులకు వారి యాజమన్యానికి గైడ్ టీచర్లకు తఙ్ఞాపికతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడి శంకర్, ఏఎంఓ బాలయ్య, జిల్లా సైన్స్ అధికారికి పి పాఠశాల కరస్పాండెంట్, ప్రమోద అలేఖ్య, వేణుగోపాల్‌రెడ్డి ,పద్మావతి అశ్విని కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వాహనాల పార్కింగ్... వైద్య సేవలకు ఆటంకం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్య శాల ముందు వాహనదారులు ఇష్టారాజ్యంగా వాహనాలు పార్కింగ్ చేయడంతో పశువుల తరలింపు, అత్యవసర సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్వేత ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో ఆమే మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండుకు సమీపంలో ఉన్న పశు వైద్యశాలకు ప్రతి రోజు అధిక సంఖ్యలో రైతులు పశువులను తీసుకవస్తుంటారు. అంతేగాకుండా పశు వైద్యలకు ముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దాని ప్రక్కనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నది. దీంతో ఆ ప్రాంతమంతా అను నిత్యం రద్దిగా ఉండే ఆసుపత్రి గేటు ముందు చుట్టుపక్కల ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు ,ద్విచక్ర వాహనాలు నిలిపివేయడంతో ఆవులు,గేదేలు, మేకలను ఆసుపత్రిలోకి తీసుకేళ్లడం కష్టంగా మారుతుందని ఆమే తెలిపారు. ఈ సమస్యపై స్థానిక పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకుపోయిన చర్యలు తీసుకోవడం లేదని ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన పంచాయతీ అధికారులు చోరవ చూపి వైద్యశాల పరిహార ప్రాంతంలో నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసి వైద్య సేవలకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/కోహెడ: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సుజాత బాలకిషన్,మార్కెట్ కమిటీ చైర్మెన్ నిర్మలా జయరాజ్,పీడీ డీఆర్డీఏ జయదేవ్ ఆర్యలతో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.రైతులు వరి ధాన్యాన్ని తాలు పట్టిన అనంతరం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అదనంగా జోకితే కొనుగోలు కేంద్రాలదే భాధ్యత అని అన్నారు.వచ్చే సీజన్‌లో వరి వేయకూడదని ఇబ్బందులు ఉంటాయని సూచించారు.నీళ్లు పొదుపుగా వాడుకోవాలని వచ్చే వర్షాకాలం వరకు వర్షాలు పడే అవకాశం లేదని వర్షాలు పడితే నీరు ఇంకేలా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ప్రజా ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు

ప్రజాపక్షం/సంగారెడ్డి : దేశ వ్యాప్తంగా బాలల భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి కార్యదర్శి బి. సౌజన్య సంగారెడ్డి జిల్లాలోని మూడు పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బాగంగా పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సదాశివపేటలోని ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాల ప్రభుత్వ న్యూ హైస్కూల్‌లలో విద్యార్థులకు బాలల హక్కులు భద్రత రక్షణ ,సంక్షేమంపై అవగాహన కల్పించారు. బాలలపై జరిగే హింస, వేదింపులు ,లైంగిక దోపిడి, ఇతర అనుచిత చర్యలను అరికట్టడంతో ప్రతి ఒక్కరూ భాద్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు, అనురక్షిత పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాద్యాయులు సంబందిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో బాలల హక్కులు వ్యక్తిగత భద్రత చట్టపరమైన రక్షణపై అవగాహన పెంపొందించడమే ప్రదాన లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కృషా చేస్తుంది.

